నిదురపో ......నిదురపో .....నిదురపో ...

నిదురపో ......నిదురపో .....నిదురపో ...

నిదురపోరా ...తమ్ముడా .....నిదురపోరా .....తమ్ముడా

నిదురలోన గతమునంతా నిముషమైనా మరచిపోరా ||నిదుర||

కరుణలేని ఈ జగాన కలత నిదురే ....మేలురా ..

నిదురపోరా .....తమ్ముడా

కలలు పండే కాలమంతా కనులముందె కదలిపోయె ఆ ...

కలలు పండే కాలమంతా కనులముందె కదలిపోయె

లేతమనసున చిగురుటాశ పూతలోనే రాలిపోయె

నిదురపోరా ......తమ్ముడా ...

జాలి తలిచి కన్నీరు తుడిచే దాతలే కానరారే ..ఏ ...

జాలి తలిచి కన్నీరు తుడిచే దాతలే కానరారే

చితికిపోయిన జీవితమంతా చింతలో చితి అయే ...

నీడచూపే, నెలవు మనకూ ... నిదుర పోయేరా...తమ్ముడా

నిదురపోరా తమ్ముడా ....నిదురపోరా ....తమ్ముడా ....

www.telugulyrics.org